క్లుప్తంగా

రామగిరిలో పరిటాల కుటుంబానికి ఎదురుదెబ్బ



రామగిరి: వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రామగిరి: మండలంలో పరిటాల కుటుంబానికి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన మురళి, లక్ష్మయ్య, నగేష్, నరసింహ తదితర కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అనంతపురంలోని తన స్వగృహంలో వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా పరిటాల కుటుంబం కోసం పని చేశామన్నారు. అయినా ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదన్నారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. పార్టీ గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కర్రా హనుమంత రెడ్డి, మారుతీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్బూల్

నల్లచెరువు: పోలేవాండ్లపల్లికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజారెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ వజ్ర భాస్కర్‌రెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రామాంజి,నరసింహారెడ్డి,యుగంధర్, హరీష్, మధు, రవి రాజా తదితరులు ఉన్నారు.ఇమ్రాన్,షమీల్ పాల్గొన్నారు.

పింఛన్ కష్టాలకు బాబే కారణం

తాడిమర్రి: అవ్వా తాతలు పింఛన్ కష్టాలకు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబే కారణమని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. చిల్లయ్యకొండయ్యపల్లి, పెద్ద కోట్లలో శుక్రవారం ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జొల్లిరెడ్డి అశ్వర్థతో కలిసి ఆయన ప్రచారాన్ని చేపట్టారు. 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్ప గారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్ రెడ్డి, యువజన మండల కన్వనర్ సిద్దే మోహన్‌రెడ్డి, జొల్లిరెడ్డి రామన్న, జొల్లిరెడ్డి క్రిష్ణయ్య, పార్నపల్లి సంజీవ్, అశ్వర్థరెడ్డి, మురళీ మోహన్‌రెడ్డి, పాటిల్ ప్రకాష్‌రెడ్డి, ఆర్వేటి కాటమయ్య, మారక శివారెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

బత్తలపల్లి: రాష్ట్రంలో టీడీపీ నాయకులు పెడుతున్న కేసులు, ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేయడం, వేధింపులకు నిరసనగా మండలంలో 139 మంది వలంటీర్లు తమ పోస్టులకు రాజీనామా చేశారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శివనాగప్రసాద్‌కు వలంటీర్లు రాజీనామా పత్రాలను అందజేశారు.

ముదిగుబ్బ: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 89 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను పంచాయితీ కార్యదర్శి మంజులకు అందజేశారు.

కేతిరెడ్డి ఆత్మీయ పలకరింపు



ముస్లింలను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని మదీనా మసీదు సమీపంలో శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ముస్లింలను ఆత్మీయంగా పలకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారిని పేరుపేరునా పలకరించి వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ముస్లింల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ అండగా నిలవాలని కోరారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తన తోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు.

రేపు బీసీల ఆత్మీయ సదస్సు

కదిరి అర్బన్: పట్టణంలోని దత్తాగార్డెన్స్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు బీసీల ఆత్మీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బత్తల హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం కుమ్మరవాండ్లపల్లిలో వారి నివాసంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డా. బత్తల వెంకటరమణ, ఆదినారాయణతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్య హాజరవుతారని తెలియజేశారు.

సత్యకుమార్.. అన్నీ అబద్ధాలే

- పదవి కోసం పేరు మార్పు
- ఓసీ అయినా బీసీగా చెలామణి
- బీజేపీ అభ్యర్థిపై ఎమ్మెల్యే కేతిరెడ్డి ధ్వజం



బహిరంగ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



బహిరంగ సభకు హాజరైన ప్రజలు

ముదిగుబ్బ: పేరులో సత్యం తప్ప.. ఆయన చెప్పేవన్నీ అసత్యాలే అని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్‌పై ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. పదవి కోసం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మతో కలిసి ఎమ్మెల్యే కేతిరెడ్డి శుక్రవారం ముదిగుబ్బలో పర్యటించారు. వీరికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపిస్తూ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేతిరెడ్డి మాట్లాడుతూ కూటమి నుంచి బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగిన సత్యకుమార్ తనది బీసీ కులమని చెప్పుకుంటూ ఆ సామాజికవర్గం ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మరాఠీ కులానికి చెందిన ఆయన అసలు పేరు రకరకాలుగా ప్రచారంలో ఉందన్నారు. చదువుకున్నపుడు పేరు సత్యనారాయణరావు అని, ఓసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని సర్టిఫికెట్లలో ఉందన్నారు. రాజకీయ లబ్ధి కోసం తనపేరు సత్యకుమార్ యాదవ్ అని, బీసీ కులమని ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరిచారన్నారు. ఈ విషయాలన్నీ సోషల్ మీడియా వేదికగా వైరల్‌గా మారాయన్నారు. ఇలాంటి వంచకుడు ప్రజలకు సేవ చేయగలడా.. జూన్ నాలుగో తేదీ తర్వాత నియోజకవర్గంలో కనిపిస్తారా.. తన అనుచరులు, నాయకులకు సత్యకుమార్ ఏ చిరునామా ఇస్తాడు... ఎక్కడ అందుబాటులో ఉంటాడు అంటూ కేతిరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎలాగైనా అధికారంలోకి రావడానికి అలవికాని హామీలు ఇచ్చి.. ఓట్లు వేయించుకుని తర్వాత వాటిని విస్మరించే చంద్రబాబుతో జతకట్టిన బీజేపీని సైతం ప్రజలు నమ్మబోరన్నారు. ఉత్తుత్తి హామీలతో అబాసుపాలయ్యే బాబును నమ్మలేకే మేనిఫెస్టోలో ప్రధాని మోదీ తన ఫొటోను కూడా ముద్రించకుండా జాగ్రత్తపడ్డారన్నారు. జగన్ పాలనలో మేలు జరిగి ఉంటే ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, హిందూపురం ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను అఖండ మెజార్టీతో గెలిపించాలని కేతిరెడ్డి కోరారు. సంక్షేమం, అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ అభ్యర్థించారు. కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, కన్వీనర్ సీవీ నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీలు వెంకటరెడ్డి, క్రిష్ణమ్మ, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీలు వరలక్ష్మి, శివమ్మ, నాగప్ప, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, సింగిల్‌విండో అధ్యక్షులు బయపరెడ్డి, బీపీ ఓబిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రాయుడు, మల్లాగుండ్ల భాస్కర్, వెంకటేశ్వర్‌రెడ్డి, కసిరెడ్డి కృష్ణారెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, శ్రావణ్ కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డికి జన నీరాజనం

ధర్మవరం అర్బన్: పట్టణంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ప్రజలు నీరజనాలు పట్టారు. పట్టణంలోని 1,2,3,4,5 వార్డుల్లో శుక్రవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి వీధిలోనూ ప్రజలంతా పూల వర్షం కురిపించారు. గజమాలలతో ఎమ్మెల్యే కేతిరెడ్డిని సన్మానించారు. గుమ్మడికాయలు, హారతులతో ఎమ్మెల్యేకి మహిళలు దిష్టి తీశారు. బాణసంచా కాలుస్తూ అభిమానులు జై కేతిరెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నమస్కరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. జేసీబీలపై ఎక్కిన అభిమానులు పూల వర్షం కురిపిస్తూ ఫ్యాను సింబల్ చూపుతూ జై కేతిరెడ్డి జై కేతిరెడ్డి అని కేరింతలు కొట్టారు. శాంతినగర్‌లో ఏకంగా వార్డు మొత్తం ప్రజలు రోడ్డుకు రెండువైపులా నిల్చుని పూలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, చేనేత నాయకులు కాచర్ల అంజి, గడ్డం శ్రీనివాసులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కేతిరెడ్డికి పూల వర్షం కురిపిస్తున్న మహిళలు

ధర్మవరంలో టీడీపీకి షాక్

- వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ బీసీ నేత గడ్డం కుళ్లాయప్ప, బడిగింజల రమణ



వైఎస్సార్‌సీపీలోకి చేరిన బీసీనేతలతోఎమ్మెల్యే కేతిరెడ్డి



గడ్డం కుళ్లాయప్పతో ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం: ధర్మవరంలో టీడీపీకి పెద్ద షాక్ తగిలింది. బీసీ సామాజిక వర్గంలో పట్టున్న గడ్డం కుళ్లాయప్ప వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ధర్మవరంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం గడ్డం కుళ్లాయప్ప, బడిగింజల రమణ, గడ్డం కుమార్, అక్బర్, ఆటో బాషాతోపాటు అనుచరులంతా టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గడ్డం కుళ్లాయప్ప మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన అభివృద్ధి పనులు చూసి వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరానన్నాడు. బీసీలంతా ఒక్కసారి ఆలోచించి ఎక్కడి నుంచే వచ్చిన నాయకుడు కావాలా... నిరంతరం మనకు అందుబాటులో మన ఇంటికే వచ్చి మన సమస్యలు అడిగి తెలుసుకునే ఎమ్మెల్యే కేతిరెడ్డి కావాలో ఆలోచించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, చేనేత నాయకులు గడ్డం శ్రీనివాసులు, కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్, నాయకులు నీలూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి కార్యకర్త

బత్తలపల్లి: దంపెట్లకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త చిల్లా శివయ్య తిరిగి సొంత గూటికి చేరుకున్నాడు. ఇటీవల గ్రామంలో బీజేపీ నాయకులు పర్యటించినప్పుడు కొందరు టీడీపీ నాయకులు పార్టీలోకి చేర్చుకున్నారన్నారు. గురువారం రాత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో తిరిగి పార్టీలో చేరారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రచారానికి తరలివచ్చిన జనం

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వేపకుంట టీడీపీ నేతలు

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పాలనను చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని ముత్తువకుంట్ల, తల్లిమడుగుల, బాలేపాళ్యం, కోనాపురం, పాతపాళ్యం, తగరకుంట, తూంచర్ల గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామాల్లో ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గతంలో టీడీపీకి పట్టున్న ముత్తువకుంట, తల్లిమడుగులలో పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు.

బాబు అబద్ధపు హామీలు నమ్మకండి

అధికారం కోసం టీడీపీ నేత చంద్రబాబు ఇచ్చే అబద్ధపు హామీలను ఎవ్వరూ నమ్మవద్దని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రజలకు సూచించారు. ముత్తువకుంట్ల, తగరకుంట గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి రాప్తాడు ఎమ్మెల్యేగా తనను, హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మ అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కురుబ సంఘం నాయకురాలు శివబాల, నరసింహాగౌడ్, ఎంపీపీ కుంపట్టి భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథ రెడ్డి, అగ్రిబోర్డు చైర్మన్ వెంకటరాముడు, డైరక్టర్ ప్రభాకర్, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, పార్టీ నాయకులు నాగముని, సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్యాలు, అనిల్, భాస్కర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, గోవిందురెడ్డి, పెద్దిరెడ్డి, పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

చెన్నేకొత్తపల్లి: మండల వ్యాప్తంగా టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు థాకర్షితులైన పలువురు టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన టీడీపీ నేతలు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పాలగొర్ల నాగరాజు, బోయ నవీన్, రామన్న, నీలకంఠా రెడ్డి, సి.రామదాసు, ఎరికల పోతలయ్య, ఎం.ఎ ముత్యాలన్న, సీవీ వెంకటేశులు, చెంచుల ఓబులేసు, చిన్న కుళ్లాయప్ప, పి.యు చిన్న నాగయ్య, పూజారి ఓబుళపతి, సి.ఎల్.వి.ఓబులేసు, పి.యు.సుబ్రమణ్యం ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

కనగానపల్లి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. కేఎన్ పాళ్యం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు గొని హనుమప్ప, వెంకటప్ప, సంజీవరెడ్డి, హనుమంతప్ప, గొని అశోక్, అశ్వర్థ, ఎల్లప్ప, పోతన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వేపకంట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ప్రతాప్, రామలింగమయ్య, మమత, ఓబులమ్మ వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు ముత్తువకుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు శశిధర్, చంద్ర, సంతోష్, శివయ్య ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్



పార్టీలో చేరిన వారితో బీఎస్ మక్బూల్, అత్తార్ చాంద్‌బాషా



రోడ్ షో నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

గాండ్లపెంట: రాష్ట్రాభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు కేవలం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్‌అహ్మద్ అన్నారు. శుక్రవారం గొడ్డువెలగల పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తుమ్మలబైలు, తుమ్మల బైలుతండా, కటారుపల్లి, కటకంవారిపల్లి, తూపల్లి, వంకపల్లి, జురుకువారిపల్లి, జీనులకుంట, గాండ్లపెంట పంచాయతీలోని వద్దిరెడ్డిపల్లి, కొట్లపల్లి, నాయనివారిపల్లి గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మహిళలు ఆయనకు హారతులు పట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ బూటకపు మేనిఫెస్టోతో మోసపోవద్దని అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేసిన వైఎస్సార్‌సీపీకి మరోమారు అవకాశం ఇవ్వాలని కోరారు. కటారుపల్లి క్రాస్ నుంచి గాండ్లపెంట వరకు యువజనుల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆంజనేయులు, అబ్బాఆంజనేయులు, బుక్కారవీంద్రానాయక్, పార్టీ మండల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జడ్పీకోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డిచంద్రశేఖరరెడ్డి,రాష్ట్రబీసీ కన్వీనర్ జక్కలనరసింహాగౌడ్, మైనార్టీ కన్వీనర్ బహావుద్దీన్, ఆర్బీకే అధ్యక్షుడు శంకర్‌నాయుడు, గజ్జలలోకేశ్వరరెడ్డి, ట్రేడ్‌యూనియన్‌నాయకులు కృష్ణారెడ్డి, ఉత్తన్న, నాగార్జునరెడ్డి, చవ్వాశ్రీనివాసరెడ్డి, రామాంజులరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆదిబయన్న, హుస్సేన్‌పీరా, గంగాద్రి, శ్రీరాములు, గంగాధర్, శ్రీరాములునాయక్, మాజీ డైరెక్టర్‌లు పురుషోత్తరెడ్డి, ఫారుక్, మేకల నరసింహులు, ఇక్బాల్, మైను, రాజన్న, శ్రీనివాసులు, కొండయ్య, పాల్గొన్నారు.

కదిరిలో టీడీపీకి కోలుకోలేని దెబ్బ

- వైఎస్సార్‌సీపీలోకి తెలుగు యువత నాయకులు, 100 కుటుంబాలు

కదిరి టౌన్: కదిరిలో టీడీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఎన్నో ఏళ్ల నుంచి ఆ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న సీనియర్ నాయకులు, 100 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం పట్టణంలోని అమృత ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకుడు శ్రీకాంత్ నాయుడు, కొమ్మినేని మధులతో పాటు వారి అనుచరవర్గం అంతా వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బండారు మురళి, జగన్‌యాదవ్, జంపాల పవన్, నాగేంద్ర, మహి యాదవ్, శివనాయక్, కౌన్సిలర్లు ఉన్నారు.

ఉత్సాహంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



కుటాగుళ్లలో ప్రచారం చేస్తున్న యువ నాయకుడు ప్రణీత్‌రెడ్డి



బండ్లపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



చలమకుంట్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



మేకలచెరువులో ప్రచారం చేస్తున్న నేతలు



నల్లచెరువులో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు



రెడ్డివారిపల్లితండాలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తలుపుల : పార్టీలకు, కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరగాలంటే ఫ్యానుగుర్తుకు ఓటువేసి జగనన్నను ఆశీర్వదించాలని శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి పూల శ్రీనివాసులురెడ్డి కోరారు. బండ్లపల్లి బీసీ, ఎస్సీ కాలనీ, బండ్లపల్లి, ఎగువ హరిజనవాడ, దిగువబైగారిపల్లి, పల్లవాండ్లపల్లి గ్రామాల్లో సర్పంచ్ కొండారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషాతో కలిసి పూల శ్రీనివాసులురెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. బండ్లపల్లిలో మసీదుకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని నాయకుల దృష్టికి తీసుకురాగా, అధికారంలోకి రాగానే చర్యలు చేపడతామన్నారు. సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫీనాయక్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణరెడ్డి, అనూష, నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, మల్లినాయుడు, జేసీఎస్ కన్వీనర్ టోపీరమణ, సర్పంచ్‌లు షేక్షావలి, పెద్దినాయుడు,దివాన్‌వలి, సీనియర్ నాయకులు ఓబులరెడ్డి,మదుసూదన్‌రెడ్డి, వివేకానందరెడ్డి, శేఖరశెట్టి, గజపతిరెడ్డి, ఓబులరెడ్డి పాల్గొన్నారు.

కదిరి అర్బన్: చలమకుంట్లపల్లి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, జేసీసీ కన్వీనర్ లింగాల మధుసూదన్‌రెడ్డి, లీగల్ సెల్ జోనల్ అధ్యక్షుడు లింగాల లోకేశ్వరెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, మండల కన్వీనర్‌ప్రకాష్, పట్నం సర్పంచ్ చలపతినాయక్, విశ్వనాథ్, కోట్రెడ్డి, లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ కుమార్‌రెడ్డి, జైనుల్లాతో పాటు పలువురు పాల్గొన్నారు. అలాగే కుమ్మరాండ్లపల్లిలో యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కదిరి టౌన్: కుటాగుళ్లలో వైఎస్సార్‌సీపీ యువనేత కేవీ ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కౌన్సిలర్లు ఆవుల స్వామి,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీకుంట: మేకలచెరువు పంచాయతీలో మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాలక్రిష్ణనాయుడు, రామచంద్రారెడ్డి, హరిహరప్రసాద్‌రెడ్డి, షామీర్‌బాషా, వైస్‌ఎంపీపీ కేశవరెడ్డి శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 13న జరిగే ఎన్నికలలో రెండు ఓట్లు 'ఫ్యాన్' గుర్తుకు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. స్థానిక సర్పంచ్ బంద్రేవు సరిత, సర్పంచ్ రామాంజులురెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, వాటర్‌షెడ్ చైర్మన్‌లు బయారెడ్డి, ఓబుళరెడ్డి, క్రిష్టారెడ్డి, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, మాజీమార్కెట్‌యార్డ్ చైర్మెన్ రాఘవయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, గ్రామకన్వీనర్లు గోవిందునాయక్, అస్లం, బీసీసెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, ఉపసర్పంచులు భాస్కర్‌రెడ్డి, సామిరెడ్డి, నబీసాబ్, స్థానిక నాయకులు రాజారెడ్డి, సిద్ధారెడ్డి, ప్రకాష్, పురుషోత్తంరెడ్డి, అల్లాబక్షు, వెంకటరామిరెడ్డి, శేఖర్‌నాయుడు, సత్యనారాయణ రాజ్, రంగారెడ్డి, మహేశ్వరరెడ్డి, ఆంజన్‌రెడ్డి, ఈశ్వర్ నాయక్, రామచంద్ర, కిష్టా, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: పి.కొత్తపల్లి, నల్లచెరువు మేజర్ పంచాయితీ, బాలేపల్లి తండాలలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మకూబ్‌ల్ అహ్మద్, బోయ శాంతమ్మకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, మండల కన్వీనర్ బట్టీ హైదర్ వలి, టెంపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నిరంజన్‌రెడ్డి, కె.రమణారెడ్డి, పెద్ద మౌలాలి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ముస్తఫా, సర్పంచులు పంచరత్నమ్మ, సోనాలమ్మ, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, మాధవిలత, టెంపుల్ మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి. నాయకులు రామాంజనేయులు, హైటెక్ రమణ, రామమోహన్‌రెడ్డి, మొండెం చంద్రారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, మహమ్మద్ రఫి, హనుమంతురెడ్డి, శేఖర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఎస్.శంకర్,హైదర్‌వలి, నారాయణప్ప, నారాయణ స్వామి, ఎం.రామాంజి, బాలక్రిష్ణనాయక్, పోలీస్ రెడ్డెప్ప పాల్గొన్నారు.

తనకల్లు: జగనన్న మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్ అన్నారు. రెడ్డివారిపల్లి, గుంజువారిపల్లి, గోపేపల్లి, రెడ్డివారిపల్లి తండాలో శుక్రవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, లాయర్ ఫైజుల్లా, నాయకులు దేశాయి భక్తవత్సల రెడ్డి, బైక్ భాస్కర్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీకంఠారెడ్డి, దేశాయి గణేష్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, వాల్మీకి సుధాకర్, రామ్‌దేశాయ్, చిదానందరెడ్డి, అశోక్‌రెడ్డి, రాజారెడ్డి, రెడ్డిపీరా, బీఎస్ నిజాం, తబ్రేజ్, నీలకంఠారెడ్డి, బాబాఫక్రుద్దీన్, సిద్దారెడ్డి, రహంతుల్లా, ముస్తఫా, కొండా మల్లికార్జున, మబ్బు మోహన్‌రెడ్డి, రెడ్డిశేఖర్ రెడ్డి, సర్వేశ్వరరెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, శ్రీనివాసులు, చంద్ర, రామకృష్ణ, గోపాల్, రామ మోహన్‌రెడ్డి, ఇటుక వెంకటరమణ, మహేశ్వర్‌రెడ్డి, జవహర్, పవన్‌కుమార్, శివ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: సున్నపుగుట్టతండాలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బత్తల హరిప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డా. బత్తల వెంకటరమణ, మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ, సీనియర్ నాయకులు బత్తల ఆదినారాయణ, అబూబకర్, కో ఆప్షన్ అల్లాబకష్ పాల్గొన్నారు.